

తొర్రూరు: బీఆర్ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువా కప్పి స్వాగతిస్తున్న మంత్రి ఎర్రబెల్లి

# సమన్వయంతో పనిచేద్దాం

- పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలి
- నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా
- సంక్షేమ పథకాలతోనే విజయం
- పాలకుర్తిలో ప్రతిపక్షాలకు డిపాజిట్ దక్కదు
- కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయం
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి రూరల్, అక్టోబర్ 25: విభేదాలను వీడి కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరాల శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండలస్థాయి బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహాయ సహకారాలతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ప్రగతి పథంలో ఉంచానని, అభివృద్ధే ధ్యేయంగా పనిచేశానని అన్నారు. పాలకుర్తిలో ప్రతిపక్షాలకు డిపాజిట్ దక్కదన్నారు. సర్వేల ప్రకారం తాను సుమారు 60వేల మెజారిటీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. పాలకుర్తి మండలంతో పాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. ప్రతి గ్రామంలో గల్లీగల్లీకి సీసీతో పాటు డబుల్ రోడ్లను వేయించానన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇచ్చామన్నారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలే పార్టీని విజయపథంలో నడిపిస్తాయన్నారు. సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలకు స్థానం లేదన్నారు. బీఆర్ ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోతో ప్రజల్లో పార్టీకి ఆదరణ పెరిగిందన్నారు. ప్రతి గ్రామంలో మెజారిటీ రావాలన్నారు. పాలకుర్తి అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లోకి వలసల జోరు సాగుతోందన్నారు. పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని తిరుమలగిరి గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ ఖాళీ అవుతోందన్నారు. మంత్రి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సింగపురం పుష్పగిరి, శ్రీనివాస్, యాకమ్మ, శ్యాం, గాదరి నర్స ఎల్లయ్య, ఈర్ల మహేశ్, గాదరి నవీన్ మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, జిల్లా రైతుబంధు సమితి సభ్యుడు జర్పుల బాలునాయక్, గ్రామశాఖ అధ్యక్షుడు కూటికంటి పరశురాములు, ప్రధాన కార్యదర్శి కొడగాని సుధాకర్, ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ డైరెక్టర్ ఈర్ల రాజు, గాదరి పెద్దాపురం పాల్గొన్నారు.

### కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

తొర్రూరు: మండలంలోని పెద్దమంగ్యా తండాకు చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు 70 మంది మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చీకటాయపాలెం గ్రామానికి చెందిన సాధు చంద్రయ్య, తమ్మి మల్లికార్జున్, పల్లె సుమన్, మేర కృష్ణ, పొడిశెట్టి సంపత్, బాలగాని రాజు, పల్లపు యాకయ్య, ఓరుగంటి కుమార్ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. భారీ మెజార్టీ కోసం కృషి చేయాలని మంత్రి సూచించారు. పార్టీలోకి చేరిన వారికి తగిన గుర్తింపు, గౌరవం కల్పిస్తామన్నారు.

# అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- సమష్టిగా పనిచేసి గులాబీ జెండాను ఎగరేద్దాం
- పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి
- కాంగ్రెసోళ్లొస్తే మనం ఆగమవుతామనే విషయం తెలియజేయాలి
- టీం వర్క్‌తో శంకర్‌నాయక్‌ను గెలిపించుకోవాలి
- మానుకోటలో 27న జరుగనున్న సీఎం కేసీఆర్ సభను సక్సెస్ చేయాలి
- రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ కవిత

నెల్లికుదురు, అక్టోబర్ 25: అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ బార్డర్‌లోని సైనికుల్లా పనిచేయాలని, మానుకోటలో గులాబీ జెండాను ఎగురవేయాలని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్, ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో బూత్ లెవల్ కమిటీల నుంచి నాయకుల వరకు ప్రతి ఓటరును కలిసి స్వరాష్ట్రం సిద్ధించాక కేసీఆర్ చేసిన అభివృద్ధిని క్షేత్రస్థాయిలో విడమర్చి చెప్పాలన్నారు. కాంగ్రెసోళ్లొస్తే మళ్లీ మనం ఆగమవుతామనే విషయం ప్రజలందరికీ తెలియజేయాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తూ సమష్టిగా టీం వర్కుతో శంకర్‌నాయక్‌ను మూడోసారి గెలిపించుకోవాలన్నారు. మానుకోట గడ్డపై మూడోసారి గులాబీ జెండాను ఎగురవేసి సీఎం కేసీఆర్‌కు కానుకనిద్దామని అన్నారు. పార్టీ మీ అందరిని కంటికి రెప్పాలా కాపాడుకుంటదని, పార్టీకి శక్తివంచన లేకుండా పనిచేయాలని అన్నారు. పార్టీలో నాయకులు, కార్యకర్తల మధ్య ఎలాంటి విభేదాలు ఉండొద్దని, ఏమైనా చిన్నచిన్న మనస్పర్థలు వస్తే మనసువిప్పి చెప్పుకుని సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. మానుకోటలో ఈ నెల 27న జరుగనున్న సీఎం కేసీఆర్ సభకు అత్యధిక జనాభాను తరలించి సక్సెస్ చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అసత్య ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. తండాలో ఉన్న ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మే స్థితిలో లేరన్నారు. కేసీఆర్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు. వేల కోట్ల నిధులు కేటాయించి జిల్లాలో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మహబూబాబాద్‌లో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ సభకు ప్రతి ఒక్కరు జన సమీకరణ చేయాలని కోరారు. . కార్యక్రమంలో సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి, నూకల నరేశ్ రెడ్డి, మానుకోట ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి, మద్రి రంగారావు, జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేశ్, పార్టీ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే ప్రజా సంక్షేమం

- దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన సీఎం కేసీఆర్
- మారిన ఇల్లందు నియోజకవర్గ రూపురేఖలు
- ప్రజలు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి
- ఎమ్మెల్యే హరిప్రియా నాయక్
- జడ్పీ చైర్‌పర్సన్ బిందుతో కలిసి ఎన్నికల ప్రచారం

బయ్యారం, అక్టోబర్ 25: బీఆర్ఎస్‌తోనే ప్రజల సంక్షేమమని ఇల్లందు ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియానాయక్ అన్నారు. బుధవారం మండలంలోని కాచనపల్లి, నామాలపాడు, కొత్తపేట, సింగారం పంచాయతీల్లోని గ్రామాల్లో మహబూబాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందుతో కలిసి ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భం గా హరిప్రియ మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎంతగానో కృషి చేస్తున్నదని అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి అండగా ఉంటున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని అన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో ఇల్లందు నియోజకవర్గం రూపురేఖలు మారిపోయాయని పేర్కొన్నారు. చిరకాల స్వప్నమైన బస్సు డిపోను ఏర్పాటు చేశామని, లక్ష ఎకరాలకు పైగా నీరందించే సీతారామ ప్రాజెక్ట్ బీఆర్ఎస్ హయాంలోనే సాధ్యమైందని తెలిపారు. అభివృద్ధి కోసం ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటు వేసి మరోమారు సీఎం కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని కోరారు. అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం తనను గెలిపించాలని, మరింత అభివృద్ధి చేస్తానని ప్రజలకు వివరించారు. అదేవిధంగా నవంబర్ 1 న ఇల్లందులో జరుగనున్న ప్రజా ఆశ్వీరాద సభకు జనం తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ తాతా గణేష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బానోత్ మురళీకృష్ణ, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు రేఖ ఉప్పలయ్య, మండల అధికార ప్రతినిధి సంకు సత్తిరెడ్డి, ఆత్మ కమిటీ జిల్లా మెంబర్ ఏనుగుల ఐలయ్య, బానోత్ శ్రీనూనాయక్, సర్పంచ్ మమత, కోటి, ఎంపీటీసీ ఉపేంద్ర, భద్రయ్య, బానోత్ లక్ష్మణ్‌నాయక్, ఆర్వీ కృష్ణ, నాయకులు వెంకటపతి, సైదులు, రాము, రాజేశ్, రవి, పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా ఇస్త్రీ చేస్తున్న హరిప్రియానాయక్, పక్కన బిందు

# నిస్వార్థంగా ప్రజలకు సేవలందిస్తున్నా..

- మరోమారు భారీ మెజార్టీతో గెలిపించాలి
- మరిపెడను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చా
- స్థానికేతరులకు అవకాశం కల్పిస్తే పదేళ్ల ప్రగతి వెనక్కిపోతుంది
- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్



మరిపెడలో మాట్లాడుతున్న డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

మరిపెడ, అక్టోబర్ 25: నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి నిస్వార్థంగా సేవలందిస్తున్న తనను మరోమారు భారీ మెజార్టీతో గెలిపించాలని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ కోరారు. బుధవారం మరిపెడలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో నెలకొన్న దుర్భర దుస్థితులను, కేసీఆర్ పాలనలో జరిగిన ప్రగతిని పరిశీలించాలన్నారు. సాగునీళ్ల కష్టాలు, కరెంట్ కోతలు, తాగునీళ్లకు మహిళలు మైళ్ల కొద్ది దూరం నడిచిన దయనీయ పరిస్థితులు నేడు లేవన్నారు. చేతివృత్తులకు ప్రభుత్వం అందజేస్తున్న ఉపాధితో పల్లెల్లోనే సంపద పెరుగుతున్నదన్నారు. పట్టణాలకు వలస వెళ్లిన వారు నేడు స్వగ్రామాలకు తిరుగుముఖం పడుతున్నట్లు తెలిపారు.బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నతమైన చదువుల కోసం ప్రభుత్వం జిల్లాకు ఓ మెడికల్ కళాశాల, ఇంజినీరింగ్ కళాశాలను ఏర్పాటుకు కృషి చేసిందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ విద్యార్థులు జాతీయ స్థాయిల్లో సేవలందించనున్నారని పేర్కొన్నారు. గ్రామాలు మొదలు పురపాలిక కేంద్రాల్లోని క్రీడామైదానాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు దేహదారుఢ్యం పెంచుకునేందుకు వేదికలు ఏర్పాటు చేశారని తెలిపారు. యువతను సన్మార్గంలో నడిపించి బంగారు భవిష్యత్ అందజేయడమే సీఎం కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 91వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ వేసిన ఘనత సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఓటుకు నోటు దొంగ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డితో కాంగ్రెస్ పార్టీ చేతులు కాల్చుకుందని, తెలంగాణలో బీజేపీ కమలం వాడిపోయిందన్నారు. సుదీర్ఘ కాలం రాజకీయ ఏలుబడిలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చేయలేని ప్రగతిని సీఎం కేసీఆర్ తొమ్మిదేళ్ల కాలంలో చేసి చూపారని కొనియాడారు. డోర్నకల్, మరిపెడ మున్సిపల్ కేంద్రాలుగా ఏర్పాటు చేసి రూ. 300 కోట్లతో సుందరమైన పట్టణాలు తీర్చిదిద్దుతున్నట్లు ఎమ్మెల్యే రెడ్యానాయక్ వివరించారు. మరిపెడలో యువతకు రూ.3 కోట్లతో ఇండోర్ స్టేడియంతో జాతీయస్థాయి షటిల్ ఓపెన్ టోర్నీలకు వేదికగా మరి పెడ నిలవడం తనకెంతో గర్వకారణంగా ఉందన్నారు. సాంఘీక సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో టీఎస్ గురుకులం, టీఎస్ మోడల్ స్కూల్‌తో పాటు ఐదు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి మరిపెడను ఎడ్యుకేషనల్ హబ్‌గా నిలిపినట్లు చెప్పారు. మరిపెడలో రూ.36 కోట్లతో 3 ఎకరాల విస్తీర్ణంలో వంద పడకల ఆస్పత్రి, నర్సింహులపేట, సీరోలు, బలపాల మండల కేంద్రాల్లో రూ. కోటీ 50లక్షల చొప్పున పీహెచ్‌సీలు మంజూరు చేయించి నూతన భవన నిర్మాణాలు చేపట్టేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో స్థానికేతరులకు స్థానం కల్పిస్తే నియోజకవర్గ ప్రగతి పదేళ్లు వెనక్కు పోనుందని విచారం వ్యక్తం చేశారు. ప్రగతి దిశగా పయణిస్తున్న సీఎం కేసీఆర్‌కు సంఘీభావంగా నిలిచి అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. కార్యక్ర మంలో జిల్లా రైస్‌మిల్లర్ల సంఘం అధ్యక్షుడు, యువ నేత డీఎస్ రవిచంద్ర, మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరాకుమారి, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, జిల్లా మైనార్టీ నాయకులు అయూబ్ పాషా, మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న, గుగులోత్ రాంబాబునాయక్, గంధసిరి అంబరీష, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పల నాగేశ్వరరావు, రైతుబంధు జిల్లా సభ్యులు పొనుగోతు వెంకన్న, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు జాటోత్ బాలా జీ, బాచీ, మైనార్టీ నాయకులు సయ్యద్ లతీఫ్, మక్సుద్, ఖైరుణ్ హుస్సేన్, సర్దార్, యాకూబ్ పాషా, బదావత్ సురేశ్ పాల్గొన్నారు.